వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పోలీసులు వేధిస్తున్నారంటూ సెల్ఫీ వీడియో

కొణిజర్ల, ఏప్రిల్ 14 : పోలీసులు తనను వేధిస్తున్నారంటూ ఆరోపిస్తూ ఓ వ్యక్తి సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఖమ్మంజిల్లా కొణిజర్ల మండలంలో సోమవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని రామనర్సయ్యనగర్ గ్రామానికి చెందిన బాధితుడు జటపిట రవి సెల్ఫీ వీడియోలో తెలిపిన వివరాల ప్రకారం.. మల్లుపల్లి గ్రామానికి చెందిన ఓర్సు నరసింహారావు కొణిజర్లకు చెందిన ఓ బాలికను తీసుకొని వెళ్లాడు. ఈ విషయమై బాలిక తల్లిదండ్రులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కిడ్నాప్ కేసు నమోదైంది. కేసు విచారణలో భాగంగా రవిని పోలీసులు స్టేషన్‌కు పిలిచారు. ఇదే అదునుగా భావించిన మాజీ ప్రజాప్రతినిధి, కొణిజర్లకు చెందిన కాంగ్రెస్ నాయకుడితోపాటు మరో ఇద్దరు వ్యక్తులు, పోలీసులు తనను బీఆర్ఎస్ కార్యకర్త అనే కారణంతో కేసులో ఇరికించాలని చూస్తున్నారని, అందుకే తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సెల్ఫీ వీడియోలో పేర్కొన్నాడు. సోషల్‌మీడియాలో ఆ వీడియో చూసిన కుటుంబసభ్యులు రవిని వెతికి హుటాహుటినా ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

విచారణ నిమిత్తమే స్టేషన్‌కు పిలిచాం..

ఈ విషయమై వైరా ఏసీపీ రెహమాన్ తెలిపిన వివరాల ప్రకారం.. రవి వద్ద నరసింహారావు ట్రాలీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. నరసింహారావు ఏప్రిల్ 8న ఓ బాలికను కిడ్నాప్ చేశారని ఆ బాలిక తల్లిదండ్రులు 10వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రవి నర్సింహారావుకు తన మోటార్ సైకిల్ ఇచ్చి కిడ్నాప్‌కు సహకరించినట్లు బాలిక తల్లిదండ్రులు ఆరోపించడంతో ఎస్సై కేసు విచారణలో భాగంగా సోమవారం రవికి ఫోన్ చేసి పోలీస్‌స్టేషన్‌కు రావాలని సూచించారు. కిడ్నాప్ కేసుతో నాకు ఎలాంటి సంబంధం లేదని రవి వెంటనే తన ఫోన్‌కట్ చేశాడు. అయితే ఆ తర్వాత పోలీసులు వేధిస్తున్నారంటూ అసత్య ఆరోపణలు చేస్తూ రవి సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియా వేదికగా పోస్టు చేసి పోలీసుల మనోభావాలను దెబ్బతీయడం సరికాదన్నారు. కిడ్నాప్ కేసును త్వరలోనే చేధిస్తామని ఏసీపీ తెలిపారు. ఈ విషయమై కొణిజర్ల ఎస్సై సూరజ్‌ను వివరణ కోరగా బాలికను అపహరించిన విషయమై తన ద్విచక్ర వాహనాన్ని ఇచ్చి పంపినట్లుగా ప్రాథమిక విచారణలో తేలడంతో విచారణ నిమిత్తం మాత్రమే రవిని స్టేషన్‌కు పిలిచామని, ఎటువంటి వేధింపులకు పాల్పడలేదని తెలిపారుతెలిపారు.

వనజీవి రామయ్య జీవితం అదర్శప్రాయం

రామయ్య సతీమణి జానకమ్మతో మాట్లాడుతున్నమాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 14: పద్మశ్రీ వనజీవి రామయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలోని వనజీవి రామయ్య ఇంటికి వెళ్లి, రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. అనంతరం రామయ్య సతీమణి జానకమ్మతో మాట్లాడారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పువ్వాడ నివాళి

రామయ్య చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, నాయకులు

మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో రామయ్య ఇంటికి వెళ్లి రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రకృతి ప్రేమికుడిగా కోటి మొక్కలు నాటి ఎందరికో ఆదర్శంగా నిలిచి అందరికి ఆక్సిజన్ అందించారన్నారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో సరుకులు వితరణ

రఘునాథపాలెం, ఏప్రిల్14 : ఖమ్మం నగరానికి చెందిన వీవీసీ గ్రూప్ వ్యవస్థాపకుడు వంకాయలపాటి వీరయ్యచౌదరి వర్ధంతి సోమవారం నిర్వహించారు. వీవీసీ గ్రూప్ యండీ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. వైరా రోడ్డులోని వీవీసీ కాంప్లెక్స్‌లో చల్లటి మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బోనకల్ రోడ్డు ముస్తఫానగర్‌లోని దుర్గాభవాని వృద్ధాశ్రమంలో వృ ద్ధులకు నూతన వస్త్రాలు, కిరాణం సరుకులు అందజేశారు. ముస్తఫానగర్‌లో నిరుపేద నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించారు. సంస్థ డైరెక్టర్లు వీరేన్ చౌదరి, విక్రమాదిత్య చౌదరి, వీవీసీ గౌరవ చైర్మన్ ద్రౌపతి, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 14: సోమవారం నుంచి జరుగుతున్న అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్లను సోమవారం సత్తుపల్లిలోని ఫైర్‌స్టేషన్‌లో అగ్నిమాపక అధికారులు, సిబ్బంది ఆవిష్కరించారు. అగ్నిమాపక అధికారి వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా 15న బస్టాండ్, రైల్వేస్టేషన్, సినిమా హాల్స్ వంటి బహిరంగ ప్రదేశాల్లో అవగాహన, 16న గృహ సముదాయాల్లో, 17న ఎల్‌పీజీ గ్యాస్‌గోడౌన్, పెట్రోల్ పంపుల వద్ద, 18న ఆసుపత్రుల్లో ఫస్ట్‌ఎయిడ్, 19న పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫైర్‌సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
టెలికాలర్స్ కావలెను
★ప్రముఖ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు మంచి వాక్ చాతుర్యం కలిగిన మహిళ టెలికాలర్ కావలెను. జీతం :10,000/- నుండి 20,000/- వరకు ఇవ్వబడును. సంప్ర|| 829752 9999
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రాజీవ్ యువ వికాస్‌కు 3,466 దరఖాస్తులు

కూసుమంచి, ఏప్రిల్ 14: రాజీవ్ యువ వికాస్ యోజన కోసం మండలంలో 3,466 మంది సోమవారం నాటికి దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వారు ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. బీసీలో 1,541 మంది, ఎస్సీలు 808 మంది, ఎస్టీలు 928 మంది, మైనారిటీలు 100 మంది, ఈబీసీలు 74 మంది, దివ్యాంగులు ముగ్గురు, ఇతరులు 12 మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. సోమవారం చివరి రోజు కావటంతో 798 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో పేర్కొన్నారు.

కూసుమంచి: అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాలను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యేలు కందాళ, సండ్ర, ఖమ్మం రూరల్: నివాళి అర్పిస్తున్న మాజీ ఎంపీ నామా, బోనకల్లులో బీఆర్ఎస్ నాయకులు, సత్తుపల్లిలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది

ఖమ్మం రూరల్: అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న చింతపల్లి గ్రామస్తులు

అంబేద్కర్‌కు ఘన నివాళి

రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యూత్, బీఆర్ఎస్, బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు, వాసవీ క్లబ్, దళిత సంఘాలు, స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట బైపాస్ సర్కిల్‌లో మాజీ ఎంపీ నామ, మధిరలో జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నామ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రతి ఒక్కరి సొంతమని, ఆయన ఆశయసాధనకు నేటి యువత కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. భావి భారతదేశం కోసం ముందుగా తన ఆలోచనలు రాజ్యాంగం రూపంలో రాశారన్నారు. ఆయన ఆలోచనలు నేటికి ఆచరణనీయమన్నారు.

- నమస్తే నెట్‌వర్క్

మామిళ్లగూడెం: జడ్పీ సెంటర్‌లో అదనపు కలెక్టర్ శ్రీజ, అధికారులు, వివిధ సంఘాల నాయకులు

ఖమ్మం అర్బన్: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో.. , మామిళ్లగూడెం: అంబేద్కర్ జయంతి వేడుకలు, రఘునాథపాలెం: పాండురంగాపురంలో అంబేద్కర్ యూత్ సంఘం, వైరాటౌన్: అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

పెనుబల్లి, సత్తుపల్లిటౌన్: అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, మధిర: నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ఎర్రుపాలెం: ర్యాలీను ప్రారంభిస్తున్న ఎస్సై వెంకటేష్, కారేపల్లి: నివాళి అర్పిస్తున్న మదన్‌లాల్



కొణిజర్ల: నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు, తిరుమలాయపాలెం: పిండిప్రోలులో.., ఖమ్మం రూరల్: నివాళి అర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, కూసుమంచి: నేలకొండపల్లి సెంటర్‌లో.., సత్తుపల్లిటౌన్: కిష్టారం ఓసీలో.

నేడు బీఆర్ఎస్ సమావేశం

వైరాటౌన్, ఏప్రిల్ 14: బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం శ్రీనికేతన్ స్కూల్‌లో జరుగనున్నట్లు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సమావేశానికి వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు. నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లు మంజూరు

వైరాటౌన్, ఏప్రిల్ 14: వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ఎస్సీ కాలనీ వద్ద ఒకటి, వైరా రూరల్ మండలం రెబ్బవరం గ్రామంలో మరొకటి రెండు విద్యుత్ సబ్‌స్టేషన్‌లు మంజూరయ్యాయని డీఈ ఆపరేషన్ బండి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌ల నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలం కేటాయించగానే సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు టెండర్లు పిలిచి ఫైనల్ చేసిన వెంటనే పనులు ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పిచ్చయ్య మృతికి నివాళి

రఘునాథపాలెం, ఏప్రిల్ 14 : ఖమ్మం నగరం యూపీహెచ్ కాలనీకి చెందిన తోట పిచ్చయ్య(70) సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలిసిన 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి పిచ్చయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు కోలేటి రాధాకృష్ణ, భిక్షం, మల్సూరు, 5వ డివిజన్ కార్పొరేటర్ పల్లె బోయిన భారతి, చంద్రం, ఆటో యూనియన్ నాయకులు తోట సుధాకర్, పాల్వంచ కృష్ణ తదితరులు నివాళి అర్పించారు.

సత్తుపల్లిలో దొంగ హల్‌చల్

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 14: సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో ఇద్దరు దొంగల్ హల్‌చల్ చేశారు. ప్రయాణికుల నుంచి మూడు సెల్‌ఫోన్లు లాక్కొని వెళ్తుండగా స్థానికులు వెంబడించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ఫారెస్టు ఆఫీస్ వద్ద డివైడర్ దూకి బీఎస్ఎన్ఎల్ ఆఫీసులోకి గోడ దూకి చొరబడ్డారు. ఒకడు సెల్‌ఫోన్‌తో పరారవ్వగా మరొకరిని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు విచారిస్తున్నారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

మాట్లాడుతున్న ముస్లిం మత పెద్దలు

ఖమ్మం ఏప్రిల్ 14: వక్ఫ్ సవరణ చట్టం కేవలం మైనార్టీలపై మాత్రమే కాదు.. భారత రాజ్యాంగంపైనా దాడి వంటిదని, వెంటనే ఉపసంహరించుకోవాలని పలువురు ముస్లిం మత పెద్దలు డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం జడ్పీ సెంటర్‌లో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ ఆధ్వర్యంలో పలువురు ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి అంబేద్కర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం యూనిట్ బాధ్యులు మౌలానా మహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాష్మీ మాట్లాడుతూ వక్ఫ్ చట్టాన్ని ఉపసంహరణ చేసుకునే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామన్నారు. జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, సీపీఎం నాయకుడు వై. విక్రమ్, సీపీఐ నాయకుడు మహమ్మద్ సలాం, కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్, మహమ్మద్ అసద్, ఐలే హదీస్, జేఐహెచ్, ఎంపీజే నాయకులు పాల్గొన్నారు.

డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విలేకరులతో మాట్లాడుతున్న మురళి, లక్ష్మారెడ్డి

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 14 : ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంలో టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసిన 55 ఎకరాల భూమిలో కొంత భాగాన్ని ఆక్రమించి కొందరు అక్రమ పద్ధతిలో నకిలీ పహణీ సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న, చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని బాధితులు స్మాల్ ఎంటిటైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (సేవా) అధ్యక్ష, కార్యదర్శులు కొనిదెన మురళి, బీ లక్ష్మారెడ్డి కోరారు. సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ వ్యవహారానికి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సైతం సహకరించారని ఆరోపించారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి అక్రమానికి అడ్డుకట్ట వేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

భూభారతి పోర్టల్‌పై రైతులకు అవగాహన

బోనకల్లు, ఏప్రిల్ 14: మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూభారతి పోర్టల్‌ను హైదరాబాద్ నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా సోమవారం నుంచి భూముల రిజిస్ట్రేషన్లు భూభారతి పోర్టల్ ద్వారా ప్రారంభం అవుతాయని వెల్లడించారు. భూభారతి పోర్టల్‌లో రాష్ట్రంలోని ప్రతిఒక్క ఎకరా భూమికి సంబంధించిన వివరాలు నమోదు చేశామని వివరించారు. భూవిస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, తండ్రి పేరు మార్పులు, చేర్పులు భూలావాదేవీల్లో అవకతవకలలు జరగకుండా ఉండేలా పోర్టల్‌ను రూపొందించినట్లు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్‌కుమార్, ఆత్మకమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, ఆత్మ డైరెక్టర్ కందుల పాపారావు, నల్లమోతు సత్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, పండుగ అనూష, మరీదు త్రివేణి, షేక్ హుస్సేన్‌సాహెబ్ పాల్గొన్నారు.

వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మధిర, ఏప్రిల్ 13: వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అకాల వర్షాల కారణంగా మండలంలోని మల్లారం గ్రామంలో కల్లాల్లో తడిసిన మిర్చిని పరిశీలించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ధరలు తక్కువగా ఉండటం వల్ల మిర్చి రైతులు ఇప్పటికే తీవ్రంగా నష్టపోయారన్నారు. మిర్చి, మామిడి, మొక్కజొన్న, పెసర, వరి రైతులను కూడా తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు, మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేందర్‌రావు, షేక్ ఉద్దండుసాహేబ్, చావా వంశీకృష్ణ, వెంకటేశ్వరరావు, మచ్చా అప్పారావు, కొంగర విశ్వేశ్వరరావు, సంపసాల గోపాలరావు, కొంగర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పువ్వాడ పర్యటన

ఖమ్మం, ఏప్రిల్ 14: రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం ఖమ్మం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన పద్మశ్రీ వనజీవి రామయ్య ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అదే విధంగా గుడవర్తి గౌరమ్మ, రుద్రగాని శంకర్, పల్లి సుగుణమ్మ, యూసఫ్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, వీరూనాయక్, కూరాకుల నాగభూషణం, కర్నాటి కృష్ణ, మక్బుల్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

రెజోనెన్స్ ఇన్ఫోలో గ్రాడ్యుయేషన్ డే

గ్రాడ్యుయేషన్ డేలో డైరెక్టర్ నాగేంద్రకుమార్

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 14 : ఖమ్మం నగరంలోని రెజోనెన్స్ ఇన్ఫో పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు సోమవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు, డైరెక్టర్స్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొలిపాక నీలిమ, కొండా శ్రీధర్‌రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. విద్యార్థులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్పాట్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 14: ఖమ్మం నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో జరుగుతున్న టెస్ట్ స్పాట్‌ను సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులనుద్దేశించి ప్రసంగించారు. డీఈవో సోమశేఖరశర్మ, జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నర్సింహారావు, రంగారావు, విజయఅమృత్‌కుమార్, శ్రీనివాసరావు, రమన్, కాంతారావు, జయమ్మ, హరిత, శేఖర్, సతీష్ పాల్గొన్నారు.

గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలి

పెనుబల్లి, ఏప్రిల్ 13: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం వీఎం.బంజరలోని అంబేద్కర్ సెంటర్‌లో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్‌లో క్రుడాయిల్ తగ్గిన కేంద్రం రెండు శాతం పన్ను విధించడం సిగ్గుచేటన్నారు. పేదలు, వ్యవసాయ కార్మికులు, రైతాంగంపై మోపుతున్న భారాలపై కేంద్ర ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తూ సంపన్న వర్గాలకు దోచిపెడుతుందన్నారు. ని కార్యక్రమంలో నాయకులు గాయం తిరుపతిరావు, మిట్టపల్లి నాగమణి, కండే సత్యం, చలమాల నర్సింహారావు, నల్లమల అరుణప్రతాప్, కలకోట అప్పారావు, భూక్యా ప్రసాద్, తడికమళ్ల చిరంజీవి, తాండ్ర రాజేశ్వరరావు, తడికమళ్ల ప్రసాద్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

నీ వెంటే నేనూ..

భార్య మరణించిన గంటలోనే భర్త మృతి
నేలకొండపల్లి మండలం రామచంద్రాపురంలో ఘటన

హనుమారెడ్డి(ఫైల్)యశోద(ఫైల్)

కూసుమంచి(నేలకొండపల్లి), ఏప్రిల్ 14: ఏళ్ల క్రితం వివాహం జరిగినా వారి దాంపత్య జీవితం అన్యోన్యంగా సాగింది. ఒకరికొకరు తోడునీడగా ఉంటున్న ఆ వృద్ధ దంపతులు విధి వక్రీకరించి గంటల వ్యవధిలోనే ఒకరి తర్వాత ఒకరు మృతిచెందారు. ఈ ఘటన నేలకొండపల్లి మండలం రామచంద్రపురంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. బాధితి హనుమారెడ్డి(81), యశోద(76) దంపతులు రామచంద్రాపురంలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. అయితే ఆదివారం ఇంట్లో పని చేసుకుంటుండగా యశోద కిందపడి తలకు బలమైన గాయమైంది. వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు ఆమెను ఖమ్మం ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించింది. భార్య మరణ వార్త విన్న హనుమారెడ్డి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించింది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆ దంపతులకు ఒక కుమారుడు ఉన్నారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 14: రోడ్డు ప్రమాదంలో ఇటుకబట్టి కార్మికుడు మృతి చెందిన ఘటన సోమవారం సాయంత్రం మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో చోటు చేసుకున్నది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ల గ్రామానికి చెందిన చెరుకుపల్లి నర్సింహరావు(47) కొంత కాలంగా గ్రామ సమీపంలోని వెంకటగిరి-గుదిమళ్ల మధ్య గల ఓ ఇటుకబట్టిలో పని చేస్తున్నాడు. నర్సింహరావు సొం త పని నిమిత్తం ఇంటి నుంచి బయటకు రాగా ఖమ్మం నుంచి ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ఢీకొనడంతో నర్సింహరావుకు అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఖమ్మం రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు సేకరించి మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు